Dr.V.S.KRISHNA GOVT. DEGREE COLLEGE
(AUTONOMOUS)
NODAL RESOURCE CENTRE & AU CENTRE FOR RESEARCH
Maddilapalem, Visakhapatnam – 530013, Andhra Pradesh.
0891-2553262, https://www.drvskrishnagdc.edu.in




# NEWSPAPER CLIPPINGS
## SEPTEMBER-2024

LEARNING RESOURCE CENTRE
Dr.V.S.KRISHNA GOVT.DEGREE COLLEGE (A)
VISAKHAPATNAM

# 06.09.2024 – FRIDAY

## Dr.I.VIJAYA BABU, PRINCIPAL, Dr.V.S.KRISHNA GOVT.DEGREE & PG COLLEGE (A) RECEIVED "NATIONAL BEST PRINCIPAL AWARD"

### JANANETHA

**విజయబాబుకి ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు**

**విశాఖపట్నం, జననేత న్యూస్ :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ వి.యస్. కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. కళాశాల ఆచార్యులు డాక్టర్ ఐ విజయ బాబు కి భారత ప్రభుత్వ నీతి ఆయోగ్ గుర్తింపు కలిగిన నైపుణ్యాలు, సామర్థ్యాల పాలనా సంస్థ వారు ఉత్తమ ప్రిన్సిపల్ –2024 అవార్డుతో సత్కరించారు. ఈ అవార్డు కళాశాల ప్రిన్సిపల్ కు రావడం పట్ల అధ్యాపకులు, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులను ప్రిన్సిపాల్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి జయ, అకడమిక్



కోఆర్డినేటర్ డాక్టర్ డి శ్రావణ్ కుమార్, ఐ. క్యూ . ఏ.సి కోఆర్డినేటర్ డాక్టర్ కె. రవిబాబు,జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ జి. వి. ప్రతాప్ డాక్టర్ పి. ఉమామహేశ్వరరావు, డాక్టర్ సామ్యూల్ డేవిడ్ రాజ్, డాక్టర్ బి లక్ష్మి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ జి. లక్ష్మణరావు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### NEWS LEADER

**కృష్ణా కళాశాల ప్రిన్సిపాల్‌కు అవార్డు**

❖ డాక్టర్ విజయ్ బాబును సత్కరించిన కళాశాల విద్యార్థులు, సిబ్బంది



**విశాఖపట్నం, న్యూస్‌లీడర్, సెప్టెంబర్ 9:** నగరంలోని కృష్ణా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయ బాబుకు మరో పురస్కారం లభించింది. భారత ప్రభుత్వ నీతి ఆయోగ్ గుర్తింపు కలిగిన నైపుణ్యాలు, సామర్థ్యాల పాలనా సంస్థ ఆయనకు ఉత్తమ ప్రిన్సిపల్ - 2024 అవార్డు ప్రకటించింది. ప్రిన్సిపాల్‌కు ఈ అవార్డు రావడంతో అధ్యాపకులు, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది ఆయన్ను అభినందించారు.ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక వేడుకల్లో భాగంగా విజయ్ బాబును ఘనంగా సత్కరించారు. ప్రిన్సిపాల్ పరిపాలన సామర్థ్యము, ఆదర్శ నియమాలు, ఉన్నతమైన వ్యక్తిత్వము, గొప్ప ఉపాధ్యాయ లక్షణాల్ని ఈ సందర్భంగా అం[...] కొనియాడారు. ఆయన స్పంది[...] విద్యార్థులు, అధ్యాపకుల సహకా[...] తోనే తానివన్నీ సాధించానన్నా[...] కార్యక్రమంలో కళాశాల వై[...] ప్రిన్సిపాల్ డాక్టర్ పి జయ, అకడమి[...] కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.శ్రావ[...] కుమార్, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె. రవిబా[...] జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ జి. [...] ప్రతాప్, డాక్టర్ పి. ఉమామహేశ్వరరావు, డా[...] శామ్యూల్ డేవిడ్ రాజ్, డాక్టర్ బి. లక్ష్మి, స్టాఫ్ క్ల[...] సెక్రటరీ డాక్టర్ జి. లక్ష్మణరావు అధ్యాపకు[...] అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### SHAKSHI

**గురుదేవోభవ**













### ANDHRA JYOTHI

**మద్దిలపాలెం :** భారత ప్రభుత్వ నీతి అయోగ్ గుర్తింపు పొందిన నైపుణ్యాలు, పాలనా సంస్థ నుంచి ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు పొందిన డాక్టర్ వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయబాబును కళాశాల సిబ్బంది గురువారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి. జయ, సిబ్బంది శ్రావణ్‌కుమార్, పి. ఉమామహేశ్వరరావు, కె రవిబాబు, జీవీ ప్రతాప్, సామ్యూల్ డేవిడ్, బి. లక్ష్మి పాల్గొన్నారు.

### EENADU



కృష్ణా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయబాబును సత్కరిస్తున్న అధ్యాపక బృందం

# 11.09.2024 – WEDNESDAY

## A MEETING ORGANISED ON

## "WORLD SUICIDE PREVENTION DAY"

**EENADU**

## జీవితం చాలా విలువైనది..

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : జీవితం చాలా విలువైందని.. ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కాదని మానసిక నిపుణురాలు నిత్యఐశ్వర్య అన్నారు. మంగళవారం డాక్టర్ వి.ఎస్.కృష్ణా డిగ్రీ కళాశాలలో ఆత్మహత్యల నివారణ దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ రోజుల్లో ప్రతీ 20 సెకన్లకు ఒకరు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయబాబు, సైకాలజిస్టు సాయి లక్ష్మీ, ఉప ప్రిన్సిపల్ డాక్టర్ జయ, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మహత్యల నివారణ దినోత్సవంలో పాల్గొన్న ప్రిన్సిపల్ విజయబాబు తదితరులు

**SHAKSHI**

## ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు

- పోరాడి, సాధించాలి
- కృష్ణా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయబాబు

మద్దిలపాలెం: సమస్యలకు ఆత్మహత్యే పరిష్కారం కాదని డాక్టర్ వి.ఎస్.కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు అన్నారు. జీవితం ఎంతో విలువైందని, దానిని చేజార్చుకోవద్దని సూచించారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినాన్ని పురస్కరించుకుని కళాశాలలో జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జీవితం ఓ ప్రయాణమని, ఎన్నో ఒడిదుడుకులు ఎదురవుతాయని అన్నారు. ధైర్యంగా నిలబడి వాటిని ఎదుర్కోవాలే గానీ, తొందరపాటుతో ముగించవద్దని హితవు పలికారు. సైక్రియాటిస్ట్ బి.నిత్య ఐశ్వర్య మాట్లాడుతూ నిశ్శబ్దాన్ని బద్దలు చేయాలన్నారు. ఈ రోజుల్లో ప్రతి 20 సెకండ్లకు ఒకరు ఆత్మహత్య చేసుకుంటున్నారని, అందులో ఎక్కువ శాతం యువత ఉండటం బాధాకరమని పేర్కొన్నారు. ఆత్మహత్యల నివారణకై సమాజంలో మార్పు తీసుకురావాలని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జయ అన్నారు. మానసిక ఇబ్బంది ఉన్నవారు గవర్నమెంట్ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1 4 4 16 ద్వారా మానసిక వైద్యుల సలహాలు, కౌన్సెలింగ్ పొందవచ్చని జాతీయ సేవా పథకం అధికారి పోలా ఉమామహేశ్వరరావు సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు టి.శామ్యూల్ డేవిడ్ రాజ్, బి.లక్ష్మి, జి.వి.ప్రతాప్ పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు

# 14.09.2024 – SATURDAY

## DEPT. OF HINDI ORGANISED A MEETING ON

## “NATIONAL HINDI DIWAS”

**SHAKSHI**

### కృష్ణా కళాశాలలో హిందీ దినోత్సవం

మద్దిలపాలెం: మద్దిలపాలెం డాక్టర్ వి.ఎస్.కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు అధ్యక్షతన జాతీయ హిందీ దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల హిందీ విభాగాధిపతి పి.కె.జయలక్ష్మిని కృష్ణా కాలేజీ అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 1949లో హిందీని జాతీయ భాషగా గుర్తించిన నాటి నుంచి నేటి వరకూ ప్రతి ఏడాది సెప్టెంబర్ 14న హిందీ దినోత్సవాన్ని జరుపుతున్నామన్నారు. ప్రపంచంలో ఎక్కువగా మాట్లాడే భాష హిందీయేనన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.జయ, కళాశాల హిందీ అధ్యపకురాలు బి.లక్ష్మి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



హిందీ విభాగాధిపతి జయలక్ష్మిని సత్కరిస్తున్న కృష్ణా కళాశాల అధ్యాపకులు

**EENADU**

### ఘనంగా హిందీ దివస్

కెఆర్ఎంకాలనీ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే: విద్యార్థులు తెలుగు భాషతోపాటు హిందీ భాష కూడా నేర్చుకోవాలని సెయింట్ జోసెఫ్ కళాశాల హిందీ అధ్యాపకురాలు డాక్టర్ పి.కె. జయలక్ష్మీ అన్నారు. హిందీ దివస్‌ను పురస్కరించుకుని డాక్టర్ వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. అనంతరం ఆమెను ఘనంగా సత్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.జయ తదితరులు పాల్గొన్నారు.

## 15.09.2024 – SUNDAY

# NSS UNITS, YRC, RED RIBBON CLUB ORGANSIED A PROGRAMME ON "FIRST AID"

**SHAKSHI**

## కృష్ణా కళాశాలలో ప్రథమ చికిత్సపై అవగాహన




ఫస్ట్ ఎయిడ్‌పై అవగాహన కల్పిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

మద్దిలపాలెం: డాక్టర్ వి.ఎస్. కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ విజయబాబు అధ్యక్షతన, యూత్ రెడ్‌క్రాస్, రెడ్ రిబ్బన్ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ ప్రథమ చికిత్స దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా రెడ్‌క్రాస్ సెక్రటరీ రవికుమార్, ప్రథమ చికిత్స నిపుణుడు డాక్టర్ రహమతుల్లా ప్రథమ చికిత్స విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరిగినప్పుడు, అత్యవసర పరిస్థితుల్లో గుండెపోటుకు గురైన వారికి చేయాల్సిన సీపీఆర్ విధానాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జయ, రెడ్‌క్రాస్, రెడ్ రిబ్బన్ కో ఆర్డినేటర్లు రామకృష్ణ, సాయికృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పోలా ఉమామహేశ్వర రావు, డాకర్ శామ్యూల్ డేవిడ్‌రాజ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**SHAKSHI**

## కృష్ణా కళాశాలలో ఫస్ట్ ఎయిడ్ దినోత్సవం

సిరిపురం, సెప్టెంబర్ 14 (ప్రభన్యూస్): నగరంలోని డాక్టర్ వీఎస్ .కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం యూత్ రెడ్ క్రాస్ రెడ్ రిబ్బన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రథమ చికిత్స దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయబాబు ప్రథమ చికిత్స ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా రెడ్ క్రాస్ సెక్రటరీ రవికుమార్ ప్రథమ చికిత్స నిపుణుడు రహమతుల్లా పాల్గొని ప్రథమ చికిత్స విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరిగినప్పుడు, అత్యవసర పరిస్థితులలో, గుండెపోటుకు గురైన వ్యక్తులకు చేయవలసిన సీపీఆర్ విధానాన్ని విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివరించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జయ, రెడ్‌క్రాస్, రెడ్ రిబ్బన్ కోఆర్డినేటర్లు రామకృష్ణ, సాయి కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పోలా ఉమామహేశ్వరరావు, సామ్యూల్‌డేవిడ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 15.09.2024 - SUNDAY

# NSS UNITS PARTICIPATED IN

# "SWACHH BHARAT"

**MIRROR**

## NSS Wing Krishna College Participated In Swachh Bharat




Visakhapatnam, VenkatGiri: "To encourage the spirit of cleanliness, National Service **Scheme** NSS) volunteers from Krishna College in Visakhapatnam participated in Swachh Bharat at MVP Rythu bazaar On Saturday."The NSS volunteers participated in creating awareness among the public by holding placards and informing them about the importance of clean and healthy surroundings.The cleanliness drive went on for two hours, where students showed full enthusiasm in cleaning the street and disposing of wet and dry waste separately. The volunteers urged locals to take up proper disposal and made them aware of the benefits. In this Programme Krishna College Administration department staff also participated.

# 18-09-2024 –WEDNESDAY

## NSS UNITS ORGANISED A PROGRAMME ON

## "NATIONAL DEWORMING DAY"

### MAJOR NEWS

**కృష్ణా కాలేజీలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం**



విశాఖపట్నం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్: నగరంలోని కృష్ణా కళాశాలలో మంగళవారం జాతీయ నులి పురుగుల నివారణా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ. విజయబాబు మాట్లాడుతూ 1 నుంచి 19ఏళ్ల వయ స్సున్న పిల్లలకు నులిపురుగుల నిర్మూలన ప్రాముఖ్యత గురించి అవగాహన ఉండాలన్నారు. దేశంలోని ప్రతి బిడ్డను పురుగుల రహితంగా మార్చడానికి భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ చేపట్టిన ఈ దినోత్సవాన్ని పాఠశాలలు, కళాశాల కేంద్రాల ద్వారా 'వారి మొత్తం ఆరోగ్యం, పోషకాహార స్థితి, విద్య, జీవన నాణ్యతను మెరుగుపరచడానికి' నులిపురుగుల నిర్మూలన జరుగుతుందని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ పోలా ఉమా మహేశ్వరరావు, డాక్టర్ జీవీ ప్రతాప్, డాక్టర్ శామ్యూల్ డేవిడ్ రాజ్, డాక్టర్ బి.లక్ష్మి, యుబీఐ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్‌వీ రామారావు, ఎన్‌సీసీ అధికారులు, ఆర్ఆర్‌సీ, వైఆర్‌సీ కో-ఆర్డినేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

### JANANETHA

**కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో**

**నులిపురుగుల నివారణ దినోత్సవం**



విశాఖపట్నం జననేత న్యూస్: డాక్టర్ వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నులిపురుగుల నిర్మూలన యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పాఠశాలలు, కళాశాల కేంద్రాల ద్వారా "ఆరోగ్యం, పోషకాహార స్థితి, విద్య మరియు జీవన నాణ్యతను మెరుగుపరచడానికి" నులిపురుగుల నిర్మూలన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు, డాక్టర్ జి.వి.ప్రతాప్, డాక్టర్ శామ్యూల్ డేవిడ్ రాజ్, డాక్టర్ బి.లక్ష్మి, యూ.బి.ఐ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వి. రామారావు, ఎన్‌సిసి ఆఫీసర్లు, ఆర్.ఆర్.సి, వై.ఆర్.సి కోర్డినేటర్లు, విద్యారులు పాల్గొన్నారు.

### SHAKSHI

**విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ**



కృష్ణా కళాశాలలో విద్యార్థికి ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న ప్రిన్సిపాల్ విజయబాబు



అంగన్‌వాడీ చిన్నారులకు మాత్రలు వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

**మద్దిలపాలెం:** నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా డాక్టర్ వి.ఎస్.కృష్ణా కళాశాలలో విద్యార్థులకు మంగళవారం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు మాట్లాడుతూ నులి పురుగుల కారణంగా విద్యార్థులు తరచూ అస్వస్థతకు గురవుతారన్నారు. ఆరు నెలలకు ఒకసారి ఈ మాత్రలు మింగించడం వల్ల నులిపురుగులు పోయి, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు పోలా ఉమామహేశ్వరరావు, జి.వి ప్రతాప్, శామ్యూల్ డేవిడ్ రాజ్, బి.లక్ష్మి, యూబీఐ కో–ఆర్డినేటర్ ఎస్.వి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

**అంగన్‌వాడీ కేంద్రంలో..**

**మద్దిలపాలెం:** ఇసుకతోట అంబేడ్కర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ చేశారు. వెంకోజీపాలెం పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో చిన్నారులకు ఈ మాత్రలను దగ్గరుండి వేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఈర్ల దేవి, పట్టణ ఆరోగ్య కేంద్రం ఏఎన్‌ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# 22.09.2024 – SUNDAY

## MASSIVE PLANTAION PROGRAMME ORGANISED UNDER

## "SAWACHHATA HI SEVA CAMPAIGN"

### MIRROR

**Care For Nature - Plantation Drive at Krishna College**



Visakhapatnam,VenkatGiri:""With the mission to check growing pollution and to save our planet, "Sawachhata Hi Seva Campaign" was organized on Saturday, at Dr VS Krishna College In Visakhapatnam, as per the directives of MHRD, Govt of India. To spread awareness about environmental pollution, the students presented short skits, participated in various activities, displayed posters and placards with various slogans on discouraging the use of polybags and making alternative arrangements instead to the use of plastic and thereby support the Nationwide campaign to keep our earth green and eco- friendly.AP Pollution Control Board (APPCB), Visakha Container Terminal Pvt Ltd (VCTPL), Green Climate NGO, College Principal and staff organized a fruit plantation program in the college premises."Regional Head, AP PCB, Visakhapatnam Mukund ,Capt.Sudeep Banerjee- Terminal Head, D. Naresh Kumar-Senior Vice President, M.N. Rao planted saplings.Senior General Manager, MC Jita General Manager Vctpl, j v Ratnam Green Climate Founder,"and Dr I. Vijay Babu College Principal & S. Padmavathi, Harita Krishna Eco Club, College Staff P.Swami Naidu Dr. Padmaja, Dr. AHD Pushpalatha, NSS PO Dr. P Uma Maheshwar Rao and others participated.

### MAJOR NEWS

**కృష్ణా కళాశాలలో స్వచ్ఛతాహి సేవ**

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:



ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇచ్చిన విజ్ఞప్తికి స్పందించి డా వి.ఎస్. కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) క్యాంపస్ స్వచ్ఛతా హి సేవలో భాగంగా సిబ్బంది మరియు విద్యార్థు శ్రమదానం ద్వారా గత కొన్ని రోజులుగా భారీ క్లీనెస్ డ్రైవ్ నిర్వహించింది. AP కాలుష్య నియంత్రణ మండలి (APPCB విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ (VCTPL), గ్రీన్ క్లైమే స్వచ్ఛంద సంస్థ, కళాశాల ప్రిన్సిపల్ మరియు సిబ్బంది ఈరో కళాశాల ఆవరణలో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. విశాఖపట్నంలోని AP PCBలోని ముకుంద్ రీజనల్ హెడ్, కెప్టెన్ సుదీప్ బెనర్జీ- టెర్మినల్ హెడ్, Mr. D. నరేష్ కుమార్-సీనియర్ వైస్ ప్రెసిడెంట్, Mr M. రావు మొక్కలు నాటారు. సీనియర్ జనరల్ మేనేజర్, VCTPL శ్రీమతి MC Jita జనరల్ మేనేజర్, Mr JV రత్నం గ్రీ క్లైమేట్ వ్యవస్థాపక కార్యదర్శి మరియు డాక్టర్ I. విజయ్ బాబు, కళాశాల ప్రిన్సిపల్ & సిబ్బంది పాల్గొన్నారు. ఈ ప్లాంటేష కార్యక్రమాన్ని డా.పి. స్వామి నాయుడు డా. ఎస్ పద్మావతి, హరిత కృష్ణ ఎకో క్లబ్ ఆధ్వర్యంలో పద్మజ, డాక్టర్ ఎ.హెచ్. పుష్పలత, ఎన్ఎస్ఎస్ పి.ఒ డాక్టర్ పి ఉమా మహేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

### SHAKSHI

**మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ**

మద్దిలపాలెం: మొక్కలు పెంచి పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దామని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి రీజినల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ ముకుంద పిలుపునిచ్చారు. మద్దిలపాలెం డాక్టర్ వి.ఎస్.కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విశాఖ కంటైనర్ టెర్మినల్ అందజేసిన మొక్కలను ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులతో నాటించారు. ఈ సందర్భంగా ముకుంద మాట్లాడుతూ ఔషధ గుణాలున్న మొక్కలు ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయన్నారు. చెట్లపై పక్షులు గూళ్లు పెట్టుకోవడం ద్వారా వాటి జీవనానికి ఆశ్రయం ఇచ్చిన వాళ్లమవుతామన్నారు. దేశీయ కూరగాయలు, ఆకుకూరలు, మొక్కలు నాటి పెంచడం ద్వారా ఆర్గానిక్ కూరగాయలను పొందగలమని చెప్పారు. ఇలా నాటిన మొక్కలు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. జీవవైవిధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి ఆధారిత వ్యవసాయం ఎంతో అవసరమని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి



కృష్ణా కళాశాల ఆవరణలో మొక్క నాటుతున్న ఈఈ ముకుంద, ప్రిన్సిపాల్ విజయబాబు బృందం

బాధ్యత స్వీకరించాలన్నారు. కళాశాల ప్రాంగణంలో పండ్ల మొక్కలతో తమ విద్యా సంస్థను నందనవనంగా తీర్చిదిద్దుతామన్నారు. విశాఖ కంటైనర్ టెర్మినల్ కెప్టెన్ సందీప్ బెనర్జీ మాట్లాడుతూ తమ సంస్థ పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తోందన్నారు. అనంతరం పర్యావరణంపై అవగాహన ర్యాలీ చేశారు. విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రతినిధులు నరేష్‌కుమార్, ఎం.ఎన్.రావు, శ్రీధర్, ధనుంజయ, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జె.వి.రత్నం, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ అధికారులు, గ్రీన్ క్లైమేట్

### EENADU

**పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం**

కేఆర్ఎంకాలనీ, (మద్దిలపాలెం), న్యూస్‌టుడే : ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దామని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ పర్యావరణ ఇంజినీర్ ముకుందా పిలుపునిచ్చారు. శనివారం మద్దిలపాలెంలో ఉన్న డాక్టర్ వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ. విజయబాబు, విశాఖ కంటైనర్ టెర్మినల్ కెప్టెన్ సందీప్ బెనర్జీ, గ్రీన్ క్లైమెట్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జేవీ.రత్నం, అధ్యాపకులు పాల్గొన్నారు

### ANDHRA PRABHA

**కృష్ణా కళాశాలలో స్వచ్ఛతా హిసే**

సిరిపురం,సెప్టెంబర్ 21 (ప్రభన్యూస్):

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుమేరకు నగరంలోని వి.ఎస్. కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో స్వచ్ఛతా హి సేవ కా క్రమంనిర్వహించారు.ఇందులో బాగంగా విద్యార్థుల శ్రమదానంచేసి పరిసరాల శుభ్రం చేశారు.ఆ కాలుష్య నియంత్రణ మండలి , విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రైవే లిమిటెడ్, గ్రీన్‌క్లైమేట్‌స్వచ్ఛంద సంస్థ, కళాశాల ఆవరణలో పండ్ల మొక్కలు నాటా నాయకులు ముకుంద్ , సుదీప్ బెనర్జీ- ఉ. నరేష్ కుమార్- .క రావు మొక్క నాటారు. కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఒ. విజయ్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు. ప్లాంటేషన్ కార్యక్రమాన్ని డా.పి. స్వామి నాయుడుడాక్టర్ ఎస్ పద్మావతి, పద్మ ఎ.హెచ్.డి పుష్పలత, ఎన్ఎస్ఎస్ పి.ఒ పి ఉమా మహేశ్వర్ రావు పాల్గొన్నారు.

# 25.09.2024 – WEDNESDAY

## NSS UNITS CELEBRATED "NSS FORMATION DAY"

### MIRROR

**NSS Day Celebrations At Krishna College**



Visakhapatnam,VenkatGiri "DrVS Krishna College On Tuesday Celebrated the foundation day of the National Service Scheme (NSS) by making students understand about constitutional rights through activities.Dr. I. Vijaya babu Chairman of college spoke on the importance of NSS and about its pivotal role in nation building. Further, he shared his experience on how NSS provided a platform for his personal development by providing leadership skills, organizational skills, and social skills.College Vice-Principal Dr. P. Jaya said that a student who is an NSS volunteer will become a social worker, an effective manager, a leader, personality development experts and will face any difficult situation with self-confidence. Jaya said. On the occasion of NSS Day, song competitions, elocution contests and essay writing contests were organized and certificates and prizes were distributed to the winners. NSS program officers Dr. Pola Umamaheswara Rao, Dr. Samuel David Raj, Dr. GV Pratap, Dr. B. Lakshmi Academic Co-ordinator Dr D Sravan Kumar faculty, students, volunteers participated. After the program cultural programs were organized by the students.

### WAY2NEWS

**మహాత్మా గాంధి కల స్వచ్ఛమైన భారతదేశాన్ని నిర్మించాలి**



విశాఖఎడ్యుకేషన్, సెప్టెంబర్24(ప్రభన్యూస్): మహాత్మా గాంధీజీ కల స్వచ్ఛమైన భారతదేశాన్ని నిర్మించడం అని అందుకు గాను జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారులు వాలంటీర్లు ఆ దిశగా కృషి చేయాలని మిజోరాం యూనివర్శిటి సోషల్ వర్క్ ప్రొఫెసర్ డాక్టర్ కొట్టు శేఖర్ అన్నారు. స్థానిక జాతీయ సేవా పథకం ఆంధ్రవిశ్వవిద్యాలయం జాతీయ సేవా పథక సెమినార్ హాల్లో జాతీయ సేవా పథఖ దినోత్సవ సందర్భంగా రెండు రోజుల గాంధీ స్వచ్ఛభారత్, జాతీయ సేవా పథఖం అనే సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ స్వచ్ఛభారత్ 2014 ప్రవేశ పెట్టారని ఎన్నో అద్భుతమైన విజయాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎ. నరసింహారావు, ఆంధ్రాయూనివర్శిటి జాతీయ సేవాపథకం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

### ANDHRA JYOTHI

**గాంధీజీ కల సాకారానికి కృషి**

వెంకోజీపాలెం, సెప్టెంబరు 24: గాంధీజీ కల స్వచ్ఛమైన భారతదేశాన్ని నిర్మించడమని, అందుకు జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు, వలంటీర్లు కృషిచేయాలని మిజోరాం యూనివర్సిటీ సోషల్ వర్క్ ప్రొఫెసర్ డాక్టర్ కొట్టు శేఖర్ అన్నారు. జాతీయ సేవా పథక దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న గాంధీ- స్వచ్ఛభారత్, జాతీయ సేవా పథకం సదస్సులో ఆయన స్వచ్ఛభారత్ అద్భుత విజయాలను సాధించిందన్నారు. ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నరసింహా



కళాకారులను సత్కరిస్తున్న ఆచార్యులు

### ANDHRA PRABHA

**వీఎస్ కృష్ణ కాలేజిలో జాతీయ సేవా పథకం దినోత్సవ**

సిరిపురం,సెప్టెంబర్ 24 (ప్రభన్యూస్): నగరంలోని డాక్టర్ .ఎస్. కృష్ణప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకఆవిర్భా దినోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించార కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు అధ్యక్షతన వహి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ నాకోసం కాదు – మీకోసం అనే నినా తో ఆవిర్భవించిందన్నారు, విద్యార్థులు తరగతి గదికే పరిమి కాకుండా, సేవలో భాగస్వాములై, వారికి మానవీయ విలువ నేర్పి, సమాజం పట్ల బాధ్యతను పెంచి, ఆత్మవిశ్వాసాన్ని, సే దృక్పథాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నా ఆత్మస్థైర్యంతో ఎలాంటి గడ్డు పరిస్థితులనైనా ఎదుర్కొనే విధ తయారవుతారని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. జయ అన్నా పాటల పోటీలు, వక్తృత్వ పోటీలు, వ్యాస రచన పోటీలు నిర్వహి సర్టిఫికెట్స్ , బహుమతుల ప్రధానం చేశారు.ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పోల ఉమామహేశ్వరరావు, శామ్యూల్ డేవిడ్ రాజ్, జి వి ప్రతాప్, బి లక్ష్మి లు పాల్గొన్నారు.

### MAJOR NEWS

**కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ సేవా పథకం దినోత్సవం**



విశాఖపట్నం, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:

డాక్టర్ వి .ఎస్. కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ సేవా పథక ఆవిర్భావ దినోత్సవం వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు అధ్యక్షతన నిర్వహించినారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్‌లో విద్యార్థులు భాగస్వాములు కావడం ద్వారా "నాకోసం కాదు - మీకోసం" అనే నినాదంతో విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా, సేవలో భాగస్వాములై, వారికి మానవీయ విలువలు నేర్పి, సమాజం పట్ల బాధ్యతను పెంచి, ఆత్మవిశ్వాసాన్ని, సేవా దృక్పథాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించే విధంగా ఎన్ఎస్ఎస్ అధికారులు ప్రయత్నం చేయాలని కోరారు. ముఖ్యంగా ఎన్.ఎస్.ఎస్ కార్యకర్తగా ఉన్న విద్యార్థి సామాజిక కార్యకర్తగా, సమర్థవంతమైన నిర్వాహకునిగా, నాయకునిగా, వ్యక్తిత్వ వికాస నిపుణులుగా, ఆత్మస్థైర్యంతో ఎలాంటి గడ్డు పరిస్థితులనైనా ఎదుర్కొనే విధంగా తయారవుతారని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. జయ అన్నారు. ఎన్.ఎస్.ఎస్ డే సందర్భంగా పాటల పోటీలు, వక్తృత్వ పోటీలు, వ్యాస రచన పోటీలు నిర్వహించగా అందులో గెలుపొందిన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్స్ , బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పోల ఉమామహేశ్వరరావు, డాక్టర్ టి . శామ్యూల్ డేవిడ్ రాజ్, డాక్టర్ జి వి ప్రతాప్, డాక్టర్ బి లక్ష్మి అకడమిక్ కో-ఆర్డినేటర్ అధ్యాపకులు విద్యార్థులు వాలంటీర్లు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం విద్యార్థులు చేత సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించబడాయి.

### SHAKSHI

**ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం**









# 27.09.2024 – FRIDAY

## NSS PROGRAMMES AND ACTIVITES

EENADU



# చదువుతూ.. సేవలో తరిస్తూ...

దత్తత ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు

స్వచ్ఛభారత్‌లో భాగంగా బీచ్‌లో వ్యర్థాల సేకరణ

ఓ వైపు చదువుకుంటూనే.. మరోవైపు సామాజిక కార్యక్రమాల్లో కూడా విద్యార్థులు భాగస్వాములవుతున్నారు. డాక్టర్ వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు నగరంలోని కొన్ని ప్రాంతాలకు దత్తత తీసుకుని అక్కడ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

– న్యూస్‌టుడే, హెచ్‌బీకాలనీ, (మద్దిలపాలెం)

### దత్తత తీసుకున్న ప్రాంతాలు..

16వ వార్డులో ఇసుకతోట, రెల్లివీధి, అంబేడ్కర్‌నగర్, మద్దిలపాలెం, హెచ్‌బీకాలనీ, చాకలిపేట, కేఆర్‌ఎం.కాలనీ ప్రాంతాలను ఈ ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు దత్తత తీసుకుని పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ★ డెంగీ, మలేరియా వంటి విష జ్వరాల సమయంలో ఆయా ప్రాంతాల్లో ఈ ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఎవరైనా అనారోగ్యంగా ఉంటే వారిని మెరుగైన చికిత్సకు సిఫార్సు చేస్తున్నారు. ★ ఇప్పటికీ మూఢ నమ్మకాల వల్ల చిన్న వయసులోనే వివాహాలు చేయటం వంటి సామాజిక దుశ్చర్యల నుంచి ప్రజలను చైతన్యవంతులు చేసే దిశగా ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు కృషిచేస్తున్నారు. ★ బడి ఈడు ఉన్నా విద్యార్థులను బడికి పంపని తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేసి వారికి చదువు విలువ తెలియజేసి వారిని బడికి వెళ్లేలా ప్రోత్సహిస్తున్నారు. ★ స్వచ్ఛభారత్, బహిరంగ మలవిసర్జన నిర్మూలన, చట్టాలపై అవగాహన కల్పించటం వంటివి కూడా ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు నిర్వహిస్తుంటారు.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరిస్తూ...

### ఉత్తమ వాలంటీరుగా...

కృష్ణా డిగ్రీ కళాశాలలో ఎం.పి.సి.ఎస్. తృతీయ సంవత్సరం చదువుతున్నాను. గడిచిన రెండేళ్లలో దత్తత తీసుకున్న ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నాను. ఈ ఏడాది విశాఖ జిల్లాకే ఎన్ఎస్ఎస్‌లో ఉత్తమ వాలంటీరు అవార్డును ఆగస్టు 15న అందుకున్నాను. ఇది ఎంతో ఆనందం కలిగిస్తోంది.

### చదువుతో పాటు సేవ..

చదువు విజ్ఞానం నేర్పిస్తే.. సామాజిక సేవ మనసుకు తృప్తి కలిగిస్తుంది. మనం చదువుకోవడమే కాకుండా మనతో పాటు అందరూ చదువుకోవాలనే ఉద్దేశంతో బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించేలా దత్తత గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నాం. ఇప్పుడు చేస్తున్న సేవ మాకు భవిష్యత్తులోనూ మంచి కార్యక్రమాలు చేయడానికి దోహదపడుతుందనుకుంటున్నాను.

### అందరి సహకారంతో..

కళాశాల ప్రిన్సిపల్, ఇతర అధ్యాపకులందరి సహకారంతో విద్యార్థులను ఎన్.ఎస్.ఎస్.లో భాగస్వామ్యం చేస్తూ.. వారిలో సేవాభావం పెంపొందేలా కృషిచేస్తున్నాం. ఇది మాకు అవార్డుల సాధనకు కూడా దోహదపడుతోంది. ఈ సేవా కార్యక్రమాల వల్ల రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఎన్ఎస్ఎస్ అవార్డు, జిల్లాస్థాయి, ఏయూ పరిధిలో అవార్డు సాధించడం గర్వకారణంగా ఉంది.

# 29.09.2024 – SUNDAY

# DEPT. OF TELUGU CELEBRATED BIRTH DAY OF "GURRAM JASHIVA"

## MAJOR NEWS

### కృష్ణా కాలేజీలో ఘనంగా జాషువా జయంతి

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్



నగరంలోని కృష్ణా కళాశాలలో శనివారం గుర్రం జాషువా జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల డాక్టర్ పి.జయ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ అధ్యాపకులు, విశిష్ట తెలుగు సాహితీవేత్త నందీ అవార్డు గ్రహీత, పద్య గాన గంధర్వుడు డాక్టర్ మీగడ రామలింగేశ్వర రావు విచ్చేశారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఆర్. కుసుమ కుమారి, డాక్టర్ వి.సూర్యనారాయణ, డాక్టర్ పోలా ఉమా మహేశ్వరరావు, డాక్టర్ పి. గోపాల్ నాయుడు, డాక్టర్ డి శ్రావణ్ కుమార్, డాక్టర్ బి.లక్ష్మి, డాక్టర్ ఆర్. రాణి తదితరులు పాల్గొని ప్రసంగించారు. జాషువా చైతన్య పూరిత కవిత్వం, భారతీయ సమాజంలో మానవ సమానత్వం, దళితుల బాధాతప్త హృదయం వంటి అంశాల్ని తమ ప్రసంగాల్లో అతిథులు స్పృశించారు. గబ్బిలం, పిరదౌసి, ముంతాజ్ మహల్ స్వప్న కథ తదితర ఖండ కావ్యాల్లో ఆవిష్కృతమైన కవిత్వాన్ని, సృజనాత్మకతను, అభ్యుదయ భావాల్ని వక్తలు కొనియాడారు. జాషువా సుకవి అని, ప్రజల నాలుకల యందు ఆయన నిరంతరం ఉంటారని ముఖ్య అతిథి తెలియజేశారు. జాషువా సాహిత్యంపై జరిగిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## SHAKSHI

### గుర్రం జాషువాకు ఘన నివాళి



ఏయూలో జాషువాకు నివాళులర్పిస్తున్న తెలుగు శాఖ అధ్యక్షుడు అప్పారావు తదితరులు

విశాఖ సిటీ: నిరుపేదగా జన్మించి విశ్వనాథుడిగా ఎదిగి సిద్ధాంతాల కోసం కలం పట్టిన యోధుడు, నవయుగ కవి చక్రవర్తి పద్మభూషణ్ గుర్రం జాషువా అని ఏయూ తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య జర్రా అప్పారావు కొనియాడారు. గుర్రం జాషువా జయంతి సందర్భంగా తెలుగు విభాగంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య అప్పారావు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అనేక కవిత్వాలు రాశారన్నారు. ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ జాషువా అట్టడుగున ఉన్న నిరుపేదలను చూడగలిగిన నిబద్ధత గల సామాజిక శాస్త్రవేత్త అని పేర్కొన్నారు. జాషువా రచనల్లో సమతా, మమతా, మమకారం, ప్రేమ, వాత్సల్యం, స్వేచ్ఛ, నీతి, దేశభక్తి, విశ్వశాంతి, మానవతా మొదలైన అంశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ ఈశ్వరమ్మ, డాక్టర్ లావణ్య, డాక్టర్ వెంకటస్వామి, డాక్టర్ రత్న శేఖర్, డా.వెంకటేశ్వర్లు, డాక్టర్ సీతారత్నం, డాక్టర్ గిరీష్ కుమార్, డాక్టర్ ఎం.దాసు, డాక్టర్ ఎం.ప్రతాప్, డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ కృష్ణవేణి, పరిశోధకులు, స్నాతకోత్తర విద్యార్థులు పాల్గొన్నారు.



కృష్ణా కళాశాలలో మీగడ రామలింగేశ్వరరావును సత్కరిస్తున్న అధ్యాపక బృందం

**సమాజ చైతన్యమే జాషువా కవిత్వం**

మద్దిలపాలెం: గుర్రం జాషువా కవిత్వం సమాజ చైతన్య పూరితమైనదని సాహితీవేత్త, పద్యనాటక కళాకారుడు, నంది అవార్డు గ్రహీత, విశ్రాంత తెలుగు అధ్యాపకుడు డాక్టర్ మీగడ రామలింగేశ్వర రావు అన్నారు. డాక్టర్ వి.ఎస్.కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం గుర్రం జాషువా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జయ అధ్యక్షతన జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పద్యగాన గంధర్వుడు మీగడ రామలింగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ భారతీయ సమాజాన్ని తన ప్రసంగాల్లో జాషువా కదలించారన్నారు. అనంతరం జాషువా సాహిత్యంపై నిర్వహించిన పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఆర్.కుసుమకుమారి వి.సూర్యనారాయణ, పోలా ఉమామహేశ్వరరావు, పి.గోపాల్ నాయుడు, డి.శ్రావణ్ కుమార్, బి.లక్ష్మి, ఆర్.రాణి తదితరులు పాల్గొన్నారు.

## ANDHRA JYOTHI

### ఘనంగా గుర్రం జాషువా జయంతి



సాహితీవేత్త రామలింగేశ్వరరావును సన్మానిస్తున్న కళాశాల సిబ్బంది

**మద్దిలపాలెం, సెప్టెంబరు 28 :** డాక్టర్ వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రముఖ కవి గుర్రం జాషువా జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు సాహితీవేత్త, నంది అవార్డు గ్రహీత మీగడ రామలింగేశ్వరరావును కళాశాల సిబ్బంది సన్మానించారు. అనంతరం రామలింగేశ్వరరావు మాట్లాడుతూ జాషువా చైతన్య పూరిత కవిత్వం సమాజంలో మానవ సమానత్వాన్ని వెలుగెత్తిచాటిందన్నారు. దళితుల సాధక బాధలు తన ప్రసంగాల్లో వివరించారన్నారు. ఆయన రచించిన గబ్బిలం, పిరదౌసి, ముంతాజ్ మహల్ స్వప్న కథల సృజనాత్మకత, అభ్యుదయ భావాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జయ, అధ్యాపకులు కుసుమకుమారి, సూర్యనారాయణ, ఉమామహేశ్వరరావు, గోపాల్‌నాయుడు, శ్రావణ్‌కుమార్, లక్ష్మీ, రాణి పాల్గొన్నారు.

**వెంకోజీపాలెం :** ఏయూ తెలుగు విభాగంలోనూ గుర్రం జాషువా జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు, డాక్టర్ ఈశ్వరమ్మ, డాక్టర్ లావణ్య, డాక్టర్ వెంకటస్వామి, డాక్టర్ రత్న శేఖర్ పాల్గొన్నారు. అలాగే ఏయూ ఆర్ట్స్ కళాశాలలో గుర్రం జాషువా చిత్రపటానికి పలువురు పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్, డాక్టర్ ఎం. ప్రసాద్ పలువురు ఆచార్యులు పాల్గొన్నారు.

## AKSHARA PRALAYAM

### కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గుర్రం జాషువా జయంతి



విశాఖపట్నం.సెప్టెంబర్ 28:(అక్షర ప్రళయం ): డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం గుర్రం జాషువా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి డాక్టర్ పి.జయ వైస్ ప్రిన్సిపల్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ అధ్యాపకులు విశిష్ట తెలుగు సాహితీవేత్త నంది అవార్డు గ్రహీత పద్య గాన గంధర్వుడు డాక్టర్ మీగడ రామలింగేశ్వర రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఆర్. కుసుమకుమారి డాక్టర్ వి.సూర్యనారాయణ, డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు, డాక్టర్ పి.గోపాల్ నాయుడు డాక్టర్ డి శ్రావణ్ కుమార్ డాక్టర్ బి.లక్ష్మి,డాక్టర్ ఆర్. రాణి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాషువా చైతన్య పూరిత కవిత్వము భారతీయ సమాజంలో మానవ సమానత్వము దళితుల బాధాతప్త హృదయము తమ ప్రసంగాలలో స్పృశించారు. గబ్బిలం,పిరదౌసి, ముంతాజ్, మహల్ స్వప్న కథ, మొదలగుఖండ కావ్యాలలో ఆవిష్కృతమైన కవిత్వాన్ని, సృజనాత్మకతను అభ్యుదయ భావాలను వక్తలు కొనియాడారు. జాషువా సుకవని ప్రజల నాలుకల యందు నిరంతరం ఉంటారని ముఖ్య అతిథి తెలియజేశారు. జాషువా సాహిత్యంపై జరిగిన పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు

## ANDHRA PRABHA

### జాషువాకు ఘన నివాళి



**సిరిపురం,సెప్టెంబర్ 28 (ప్రభన్యూస్):**

నగరంలోని డాక్టర్ వివిఎస్ కృష్ణాప్రభుత్వ డిగ్రీ కాలేజిలో ప్రముఖ కవి జాషువా జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికివైస్ ప్రినిపాల్ డాక్టర్ పి.జయ అధ్యక్షత వహించారు. కళాశాల పూర్వ అధ్యాపకులు విశిష్ట తెలుగు సాహితీవేత్త నంది అవార్డు గ్రహీత పద్య గాన గంధర్వుడు డాక్టర్ మీగడ రామలిం గేశ్వర రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గుర్రం జాషువా చిత్రపటానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడుతూ జాషువా రచియితలు చైతన్యపూరిత మైనవన్నారు. కళాశాల అధ్యాపకులు ఆర్. కుసుమకుమారి, వి.సూర్యనారాయణ, పోలా ఉమామహేశ్వరరావు, పి. గోపాల్ నాయుడు , డి శ్రావణ్ కుమార్, బి.లక్ష్మి, ఆర్. రాణి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## EENADU

### జాషువా రచనలు సమాజాన్ని జాగృతం చేస్తాయి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : గుర్రం జాషువా జయంతి వేడుకలు ఏయూ ఆర్ట్స్ కళాశాలలో జరిగాయి. కార్యక్రమంలో డాక్టర్ ఎస్. వెంకట్ మాట్లాడుతూ.. జాషువా రచనలు సమాజాన్ని జాగృతం చేస్తాయన్నారు.

✦ కేఆర్ఎంకాలనీ, (మద్దిలపాలెం), న్యూస్‌టుడే: డాక్టర్ వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం గుర్రం జాషువ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## 29.09.2024 – SUNDAY

## NSS CADETS CONDUCTED "SWATCH BHARAT"

**SHAKSHI**

# కృష్ణా కళాశాలలో 'స్వచ్ఛ భారత్'

మద్దిలపాలెం: పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం తోపాటు ఆనందాన్ని పొందగలరని డాక్టర్ వి.ఎ స్.కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జయ అన్నారు. మద్దిలపాలెం డాక్టర్ వి.ఎస్.కృష్ణా ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశా లలో శనివారం ఎన్‌సీసీ క్యాడెట్లు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆమె మాట్లాడుతూ కళాశాల, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కృష్ణా ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల 13వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం



**స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్న కృష్ణా జూనియర్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు, అధికారులు**

కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ సన్యాసిరావు, డిగ్రీ కళా శాల ఎన్ఎస్ఎస్ అధికారులు పి.ఉమామహేశ్వర రావు, శామ్యూల్ డేవిడ్‌రాజ్, జి.వి.ప్రతాప్, బి.ల క్ష్మి, జి.లక్ష్మణరావు, ఎం.గోపి, బాలమురళి, ఎన్‌సీసీ క్యాడెట్లు స్వచ్ఛ భారత్ చేపట్టి కళశాల